# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE

REACHING NATIONS


*India's National Spiritual Newspaper*

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXVIII | JULY 2023 | NO. 08

పరిశుద్ధ గ్రంథము
దయతో ఈ వాక్యభాగమును
కంఠస్థము చేయండి
దేవుని స్తుతించుడి!

\- యెషయా 49 : 1-6

1. ద్వీపములారా, నా మాట వినుడి, దూరముననున్న జనములారా, ఆలకించుడి, నేను గర్భమున పుట్టగానే యెహోవా నన్ను పిలిచెను తల్లి నన్ను ఒడిలో పెట్టుకొనినది మొదలుకొని ఆయన నా నామము జ్ఞాపకము చేసికొనెను.
2. నా నోరు వాడిగల ఖడ్గముగా ఆయన చేసియున్నాడు తన చేతి నీడలో నన్ను దాచియున్నాడు నన్ను మెరుగుపెట్టిన అంబుగా చేసి తన అంబులపొదిలో మూసిపెట్టియున్నాడు.
3. ఇశ్రాయేలూ, నీవు నా సేవకుడవు నీలో నన్ను మహిమపరచు కొనెదను అని ఆయన నాతో చెప్పెను.
4. అయినను వ్యర్థముగా నేను కష్టపడితిని ఫలమేమియు లేకుండ నా బలమును వృథాగా వ్యయపరచి యున్నాననుకొంటిని నాకు న్యాయకర్త యెహోవాయే, నా బహుమానము నా దేవునియొద్దనే యున్నది.
5. యెహోవా దృష్టికి నేను ఘనుడనైతిని నా దేవుడు నాకు బలమాయెను కాగా తనకు సేవకుడనైయుండి తన యొద్దకు యాకోబును తిరిగి రప్పించుటకు ఇశ్రాయేలు ఆయనయొద్దకు సమకూర్చబడుటకు నన్ను గర్భమున పుట్టించిన యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు
6. నీవు యాకోబు గోత్రపువారిని ఉద్ధరించునట్లును ఇశ్రాయేలులో తప్పింపబడినవారిని రప్పించునట్లును నా సేవకుడవై యుండుట ఎంతో స్వల్ప విషయము, భూదిగంతములవరకు నీవు నేను కలుగజేయు రక్షణకు సాధనమగుటకై అన్యజనులకు వెలుగైయుండునట్లు నిన్ను నియమించియున్నాను.

# ఎంపికలు!

## CHOICES!



సహోదరి. ఏంజెలిన్ సెల్వకుమారి

మన అనుదిన జీవితములు అనేక ఎంపికలతో నిండియున్నవి. ప్రతి ఎంపికకు దానియొక్క ఫలితము ఉన్నది. కొన్ని ప్రాముఖ్యమైనవి మరియు మరికొన్ని కావు. కొన్ని ఎంపికలు జీవితమును మార్చివేయునవి ఉదాహరణకు భార్యల ఎంపిక, జీవితమార్గమును గూర్చిన ఎంపిక మొదలగునవి. కొన్ని ప్రాపంచికమైనవి మరియు మార్పులేనివి ఉదాహరణకు ఏమి ధరించుకోవాలి, ఏమి తినాలి అనునవి. దేవుడు నరులను సృజించినప్పుడు, ఆయన వారిని స్వేచ్ఛాజీవులుగా సృజించాడు. మానవులు మంచి మరియు చెడులను గురించి ఎంపికలను చేసుకొనే శక్తిని కలిగియున్నారు. ఏది ఏమైనా, దేవుడు ఎల్లప్పుడు మార్గదర్శకములను మనకు ఇస్తాడు, అదే విధముగా ఆయన మన నుండి ఏమి కోరుకొనుచున్నాడో మనకు తెలియజేస్తాడు అయితే ఆయన కోరుకొనిన దానిని ఎంపికచేసుకొనుటకు ఎప్పటికిని మనలను బలవంతము చేయడు. ఆయన మనకొరకు దేనినైతే ప్రణాళిక కలిగియున్నాడో దానిని మన స్వేచ్ఛచేత ఎంపికచేసుకొనుటకు దేవుడు మనలను కోరుకుంటాడు.

విశ్వమునకు అధిపతియైన మన దేవుడు మనలను ఎంతగానో ప్రేమించుచున్నాడు ఏలయనగా ఆయనను ప్రేమించుటకు మరియు ఆయనను తెలుసుకొనుటకు కూడ ఎంపిక చేసుకొనే స్వేచ్ఛను ఇచ్చాడు. ఏ పరిస్థితులలోనైన సార్వభౌముడైన మన దేవుడు ఆయనను ఎంపిక చేసుకొనుటకు మనలను బలవంతము చేయడు. ఆయన ఎల్లప్పుడు మానవజాతితో సంబంధమును కలిగియుండుటకు కోరుకొనుచున్నాడు, అయితే దానిని ఆయన మనమీద బలవంతముగా త్రోసివేయడు, బదులుగా ఆయన సాత్వికముతో ఆయనను మనము ఎక్కువగా తెలిసికొనుటకు ఎంపికచేసుకొనువరకు ఎదురుచూచును.

...... తరువాయి భాగము 3వ పేజిలో




ప్రతిధ్వనించు పిలుపు

### క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి ప్రార్థించు అవకాశమును !

5 నిమిషముల వర్తమానము మరియు ప్రార్థన!!

ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు

ప్రతి దినము- ఉదయము 5 గంటలకు.

తమిళ్ ఆదివారపు కార్యక్రమము- ఉదయము 8 : 30 నిమిషములకు.

ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

## *from your dearly beloved brother...*





### మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.


**CHIEF EDITOR**

Pastor Alex Samson Sam, B.Th., M.Div.

**ADMINISTRATION**

Bro. N. Prakasam, M.A., General Manager
Dr. Rabinder Boaz, M.S.
Bro. K. Puratchivendan

**EDITORIAL BOARD**

Sis. Jesy Veena Sam
Sis. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Dr. A. Richard Samuel, M.A., Ph.D.
Rev. Dr. K.R. Rajasekaran

**EDITOR, PUBLISHER & PRINTER**

Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 95661 31858

**E.mail ID**

sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in

**WEBSITES**

www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com

**YOUTUBE CHANNEL**

Echo of His Call


## ..... మాట ఇచ్చి దానిని నెరవేర్చిన దేవుడు....

**1 రాజులు 8 : 15**

క్రీస్తునందు ప్రియమైన సహోదరులారా!

మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు నామములో మేము మీకు శుభములు తెలియజేయుచున్నాము.

ప్రతిధ్వనించుపిలుపు యొక్క గత మాస పత్రికను చదివిన తరువాత అనేకులు మా ఆర్టికల్స్‌ను మెచ్చుకున్నారు. మేము వారందరికి కృతజ్ఞతలు తెలియజేయుచున్నాము. వారి హృదయపు లోతులలో నుండి మమ్ములను ప్రేమించుచున్న దేవుని ప్రజలందరికి మరియు మా ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికకు మరియు ఇతర పరిచర్యలకు వారి ప్రార్థనలు మరియు మంచి సలహాలతో సహకరించేవారికి మేము దీనమనస్సుతో కృతజ్ఞతలు తెలియజేయుచున్నాము.

మీ ఈ- మెయిల్ ఐడిలను మాకు పంపించమని మిమ్ములను అడిగియుంటిమి. ఎవరైతే వారి ఈ -మెయిల్ ఐడిలను మాకు పంపించారో వారికి, మేము ప్రతిధ్వనించుపిలుపు మాసపత్రికను ఇకనుండి వారి ఈ -మెయిల్ ఐడిలకు కూడ పంపిస్తాము. అంతేకాకుండ, మా ప్రతిధ్వనించుపిలుపు మాసపత్రిక 16 భాషలలో విడుదల అయిన వెంటనే వాటిని మా వెబ్‌సైట్‌నందు అప్‌లోడ్ చేస్తాము, www.echoofhiscall.org మీరు అక్కడ నుండి కూడ నేరుగా చదువుకొనవచ్చును. మీకు కావలసినట్లయితే, మీరు దానిని డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును మరియు ఒక కాపీ తీసుకొని దానిని చదువుకొనవచ్చును. చింతించవద్దు. మీరు ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఇన్ని విధములుగా క్రమముగా పొందుకొందురు.

ప్రపంచ వ్యాప్తముగా ఉన్న యౌవనస్థులు మరియు పిల్లల కొరకు ప్రతి రాత్రి 10 గంటలకు మేము సమర్పించు ప్రార్థనలు మా చదువరులచేత ఎంతగానో అంగీకరించబడ్డాయి మరియు సర్వశక్తుడైన దేవుని నుండి కూడ మంచి జవాబులను పొందుకొనుచున్నాము. దేవుని స్తుతించుడి.

మేము చాలా వేగముగా మరియు చురుకుగా పనిచేయుచున్నాము. వి బి యస్ (విరామ బైబిల్ పాఠశాల) తరగతులు గత మే నెలలో పిల్లలకొరకు నిర్వహించబడ్డాయి. 2023 జూన్ 03వ తేదిన మా నెహెమ్యా బైబిల్ కళాశాల గ్రాడ్యుయేషన్ కార్యక్రమమును ఒక ప్రత్యేక రీతిలో జరుపుకున్నాము. 2023 జూన్ 05వ తేదిన, నెహెమ్యా బైబిల్ కళాశాల మరియు సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాలకు 2023-2024వ అకాడమిక్ సంవత్సరమునకు గాను తరగతులు ప్రారంభమయ్యాయి. తరగతులు చక్కగా మరియు ప్రభావవంతముగా జరుగునట్లు దయచేసి ప్రార్థించుము. దయచేసి మా కొరకు కూడ ప్రార్థన చేయుము.

ప్రతి ఉదయము 5 గంటలకు, ఐదు నిమిషముల వర్తమానమును ఆంగ్లము, హింది, తమిళము మరియు తెలుగు అను భాషలలో మా యూట్యూబ్ ఛానెల్ నందు విడుదల అవుతాయి. దయచేసి మీ మొబైల్ ఫోన్‌లలో మా మొబైల్ సంఖ్యను సేవ్ చేసుకొనుము. మా ఫోన్ నంబరు 98410 71858. ఈ పరిచర్యకు సంబంధించిన ఏదైనా వర్తమానమును స్వీకరించుటకు ఇది మీకు సహాయపడుతుంది. దయచేసి మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ ఛానెల్‌ను సబ్‌స్క్రైబ్ చేసుకొనండి.

సాంకేతిక పరిజ్ఞానములచేత కాలము వెళ్లుచున్నట్లుగా, మనము దానిని ఇష్టపడిన ఇష్టపడకపోయిన, మనము దానితో కూడ పరుగెత్తవలసియున్నది. ఏ విధముగానైన సరే సువార్త ప్రజలందరికి చేరునుగాక. దేవునికి మహిమ కలుగును గాక. ఆమేన్.

క్రీస్తుయేసునందు మీ సేవకులు,

**పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు అలెక్స్ శ్యాంసన్ శ్యామ్**

(+91) 98412 71858 / 98410 71858, E.mail : samselvaraj333@gmail.com

1వ పేజి తరువాయి భాగము

బైబిల్ సెలవిచ్చునదేమనగా, దేవునియొద్దకు రండి, అప్పుడాయన మీ యొద్దకు వచ్చును... యాకోబు 4 : 8. అదే సమయములో, బైబిల్ ఈ విధముగా కూడ సెలవిచ్చుచున్నది, మనము ఆయనను ఏర్పరచుకొనలేదు, యేసుక్రీస్తు మనలను ఏర్పరచుకున్నాడు. మీరు నన్ను ఏర్పరచుకొనలేదు అయితే నేను మిమ్మును ఏర్పరచుకున్నాను.... యోహాను 15 : 16. మరియు ఆయనే మనలను మొదట ప్రేమించాడు....తానే మనలను ప్రేమించాడు 1 యోహాను 4 : 19. ఇప్పుడు ఇక్కడ ఆయనను ప్రేమించుటకు మరియు ఏర్పరచుటకు దేవుడు తనను తాను మన పట్ల బలవంతము చేసుకుంటూడా. ఆయన మనకు ఎల్లప్పుడు స్వేచ్ఛను ఇచ్చు సాత్వీకము గల దేవుడై యున్నాడు. అవకాశము అందరికి ఇవ్వబడినది, కేవలము కొందరు మాత్రమే ఇవ్వబడిన అవకాశమును తీసుకొని దానిని సద్వినియోగము చేసుకుంటారు.

బైబిల్‌నందు కొంతమంది ప్రాముఖ్యమైన వ్యక్తులు తీసుకొన్న ఎంపికలపై ధ్యానిద్దాము.

## ఇద్దరు దొంగలు!

యేసుక్రీస్తు కుడివైపున మరియు ఎడమవైపున వ్రేలాడదీయబడిన ఇద్దరు దొంగల ఉదాహరణ తీసుకొన్నట్లయితే, ఒకడు ఈ విధముగా చెప్పాడు- ప్రభువా, నీవు నీ రాజ్యములోనికి వచ్చునప్పుడు నన్ను జ్ఞాపకము చేసుకొనుము లూకా 23 : 42. యేసుక్రీస్తు ఈ విధముగా సమాధానము చెప్పాడు.....నేడు నీవు నాతోకూడ పరదైసులో ఉందువు లూకా 23 : 43. మరొక దొంగ జీవితమును పరిశీలించినట్లయితే, తన జీవిత చివరి దశలో కూడ యేసుక్రీస్తును దూషించుటకు నిర్ణయము తీసుకున్నాడు. ఒక దొంగ మారుమనస్సు పొంది నన్ను జ్ఞాపకము చేసుకొనుమని దేవుని అడిగితే, మరొక దొంగ ఆ అవకాశమును పోగొట్టుకొని యేసుక్రీస్తును నిందించుటకు మరియు తప్పును కనుగొనుటకు కొనసాగాడు. వారిద్దరు ఆ విధముగా ఎంపికను చేసుకున్నారు. వారిలో ఎవరిని ఎవరు బలవంతము చేయలేదు, అయితే అది జీవితమును మార్పు ఎంపిక లేక క్షణము, జ్ఞాపకము చేసుకొనుము అని చెప్పిన దొంగకు మాత్రమే కాదు మనందరికి. అందుకోనవే మనము దానిని 2023వ సంవత్సరములో దానిని గురించి మాట్లాడు చున్నాము.

## శతాధిపతి!

క్రీస్తు సిలువవేయబడిన దినమున అనేకమంది శతాధిపతులు విధులలో ఉన్నారు, దేవుని గొఱ్ఱెపిల్ల యొక్క భయంకరమైన మరణమును గూర్చి సాక్షులుగా ఉన్నారు. ఆయన ప్రత్యేకమైనవాడని చూచుటకు వారు సామర్థ్యులైరి, అయితే ఎవరు ఆయనను ఒప్పుకొనుటకు లేక అంగీకరించుటకు అనగా ఆయన ఏమైయున్నారో దానిని అంగీకరిం చుటకు ఎవరు ఇష్టపడలేదు. ఒక శతాధిపతి



ఒప్పుకొనుటకు ముందుకు వచ్చాడు. ఈ శతాధిపతి కల్వరినందు యేసుక్రీస్తు సిలువకు మేకులతో కొట్టబడినప్పుడు ఆయన పాదముల క్రింద ఉన్నాడు. అతడు ఈ విధముగా చెప్పాడు-ఈయన నిజముగా దేవుని కుమారుడు మత్తయి 27 : 54. క్రీస్తు ఎవరో బహిరంగముగా ఇతడు అంగీకరించాడు. ఈ విధముగా చెప్పుటకు ఎంతో ధైర్యము మరియు సాహసము కావలసియున్నది. ఈ రోజు కూడ మన సహోదరులు మరియు సహోదరీమణులు విశ్వాసమును బట్టి హింసింపబడుచున్నారు, అవమానపరచబడు చున్నారు, చెరసాలలో వేయబడుచున్నారు, దిగంబ రుగా చేయబడుచున్నారు, వారి యొక్క స్వంత ప్రజలచేత అవమానమునకు గురియగుచున్నారు, అగ్నిచేత కాల్చబడుచున్నారు, పెద్దలైన వారి తలిదండ్రులు హింసకు గురికావడము అను మొదలగువాటిని మనము చూచుచున్నాము. అయితే వీటినన్నిటిని సహిస్తు వారు విశ్వాసపరీక్షను ఎదుర్కొన్నారు. క్రీస్తు ప్రేమనుండి మనలను ఎడబాపు వాడెవడు? శ్రమయైనను బాధయైనను హింసయైనను కరవైనను వస్త్రహీనతయైనను ఉపద్రవమైనను ఖడ్గమైనను మనలను ఎడబాపునా? రోమా 8 : 35. పౌలు చెప్పినదానిని చెప్పుటకు ఎవరు అతనిని బలవంతము చేయలేదు. అయితే పౌలు ఆ విధముగా ఎంపికచేసుకున్నాడు.

## పిలాతు!

యేసుక్రీస్తు కొరకు జీవితమును మార్చివేయు నిర్ణయమును తీసుకొనుటకు గొప్ప శక్తి కలిగిన మరొక వ్యక్తి పిలాతు, అయితే ప్రజలను సంతోషపెట్టుటకు, పేరును తెచ్చుకొనుటకు మరియు యూదుల యొక్క మంచి పుస్తకములలో ఉండుటకు, అతడు చేయవలసిన దానిని చేయుటకు విఫలమయ్యాడు. బైబిల్ సెలవిచ్చున దేమనగా, మేలుచేయుట నీ చేతనైనపుడు దాని పొందతగినవారికి చేయకుండ వెనుకతియ్యకుము (సామెతలు 3 : 27). మనకు సమయము దొరికిన కొలది అందరియెడల మేలు చేయుదము (గలతీ...6:10). మరల మనకు అవకాశము ఇవ్వబడినది మరియు మేలును చేయుటకు మనస్సాక్షితో కూడిన నిర్ణయమును తీసుకొనుటకు బైబిల్ సూచిస్తుంది. ఉద్దేశపూర్వకమైన ఎంపికను చేసుకొనుటకొరకు

దేవుడు నిన్ను స్థాయిలో ఉంచినట్లయితే లేక ఒక స్థలములో ఉంచినట్లయితే అనగా విరిగినవారికి, అక్కఱగలవారికి, నిస్సహాయులకు, బలహీనులకు, నిరాశ్రయులకు, శారీరకముగా మరియు మానసికముగా అనారోగ్యముతో ఉన్నవారికి సహాయము చేయుటకు ఎంపిక చేసుకొనుము. సరియైన కారణము కొరకు పోరాడు వీరులు మనకు కావాలి. బలహీనులు మరియు రోగులకు సహకరించుటకు మరియు సహాయము చేయుటకు తన జీవితమంతటిని ఇచ్చిన అద్భుతమైన స్త్రీ మదర్ థెరిస్సా. Amy Carmichael యౌవనస్థురాండ్ర హక్కులకొరకు పోరాడిన వీర వనిత. సమాజములో బలహీనులుగా ఉన్నవారికి సహాయము చేయుటకు వారు ఏమి చేయగలిగారో దానిని వారు చేశారు. మరొకవైపు ప్రజలు స్వార్థపరులుగా ఉంటు తోటి సహోదర మరియు సహోదరీమణులకు సహాయమును చేయుటకు సమయము లేనివారుగా ఉండుటను చూచుట చాలా బాధకరము. సంఘములలో కూడ దీనిని చూడటము అనేది చాలా నిరుత్సాహపరచుచున్న విషయము. ఈ విషయములో మార్పు పొందుటకు దేవుడు మనకు సహాయము చేయునుగాక మరియు మనము మార్పును పొందుదాము.

యేసుక్రీస్తునందు ఏ తప్పిదము లేదని పిలాతు ఎరుగును మరియు ఆయనను విడుదల చేయుటకు ఎంపిక చేసుకొను అవకాశము ఉన్నది. యేసుక్రీస్తును నిజముగానే విడుదల చేయుటకు కోరుకున్నాడు అని నేను అనుకొనుచున్నాను. ఏది ఏమైనా, దానిని అతడు బహిరంగముగా చేయుటకు కోరుకొనలేదు, పిలాతు, ప్రజలు ఎంపిక చేయుకొనునట్లు చాలా యుక్తిగా ప్రణాళికను రచించాడు, బరబ్బాను విడుదల చేయాలా లేక యేసుక్రీస్తును విడుదల చేయాలా అని ప్రజలకు ఎంపిక చేసుకొను అవకాశమును ఇచ్చాడు, ప్రజలు యేసుక్రీస్తును విడుదల చేయుమని కోరుకుంటారని ఎదురుచూచారు. అయితే అయ్యో, వారు బరబ్బాను విడుదల చేయుమని కోరుకున్నారు! మరల, పిలాతు మంచి అవకాశమును పోగొట్టుకున్నాడు అయితే తప్పుడు ఉద్దేశము కొరకు యూదులు దానిని ఉపయోగించుకున్నారు. పోగొట్టుకొనిన అవకాశములు!!



మనలో ఎంతమంది అవకాశములను పోగొట్టుకున్నాము ఏలయనగా మనము ఎంపిక చేసుకోవలసిన సమయములో ఎంపిక చేసుకోవడములో విఫలమయ్యాము! అయితే కృపతో, దేవుడు మనకు రెండవ అవకాశమును ఇచ్చువాడైయున్నాడు. మనము అవకాశమును పోగొట్టుకొన్నప్పుడు దేవుడు మరొక ప్రణాళికతో ఎల్లప్పుడు మన యొద్దకు వచ్చును. అటువంటిది దేవుని ప్రేమ. నేను దీనిని చేసియుండవలసినది దానిని చేసి ఉండవలసినది, అయితే నా వయస్సు గతించినది, నా బలము వెళ్లిపోయినది, సంవత్సరములు వ్యర్థమైపోయాయి అని మీరు కూర్చొని ఆలోచిస్తు ఉండవచ్చును!

ప్రియమైన సహోదర మరియు సహోదరీ మణులారా, మీరు సమయమును పోగొట్టుకున్నారని మరియు దానిని ఇప్పుడు చేయుటకు చాలా ఆలస్యమైనదని మీరు ఆలోచించుచున్నట్లయితే, అది దేవుని రాజ్యములో ఎప్పటికిని ఆలస్యము కాదని జ్ఞాపకము ఉంచుకొనుము. దేవుని సమయము సంపూర్ణమైనది. మోషే 40 సంవత్సరముల వయస్సులో ఉన్నప్పుడు ఉపయోగించుకొనలేదు అయితే 80 సంవత్సరముల వయస్సులో ఉపయోగించుకున్నాడు. కాలేబు 80 సంవత్సరముల వయస్సులో పోరాడి జయించుటకు బలమును కలిగియుండెను. వ్యర్థమైపోయిన మీ సంవత్సరములను యేసుక్రీస్తుకు సమర్పించుము ఆయన వాటిని అందమైనవాటిగా తీర్చిదిద్దుతాడు. నాకు పాత పాట జ్ఞాపకము చేయబడినది.

సమస్తమును యేసునకు ఇమ్ము. పగిలిపోయిన కలలు, గాయపడిన హృదయాలు విరుగగొట్టబడిన బొమ్మలు అను మొదలగు వాటినన్నిటిని యేసునకు ఇమ్ము. ఆయన మీ దుఃఖములను సంతోషముగా మార్చును. సమస్తమును యేసునకు ఇచ్చుటను మనము నేర్చుకొందాము.

# పేతురు!

యేసుక్రీస్తు శిష్యులలోని మొదటి శిష్యులలో ఒకడు పేతురు. యేసుక్రీస్తుతో ఎల్లప్పుడు ఉండు ముగ్గురు శిష్యులలో ఒకడు పేతురు. పేతురు యేసుక్రీస్తుతో కూడ అత్యంత ప్రాముఖ్యమైన సంఘటనల సమయములో ఉన్నాడు, పేతురు రూపాంతరపు కొండమీద ఉండి యేసుక్రీస్తు ఎవరో అను విషయమై సాక్షిగా ఉన్నాడు.

నేను పేతురు యొక్క గుణమును ఎంతగానో ప్రేమించుచున్నాను! ప్రేమ మరియు ఆసక్తి కలిగిన గొప్ప వ్యక్తి పేతురు. ఇతడు రూపాంతరపు కొండమీద యేసుక్రీస్తుకు, మోషేకు మరియు ఏలీయాకు గుడారములు కట్టాలని కోరుకొన్నాడు. యేసుక్రీస్తు తన భయంకరమైన మరణమును గురించి మాట్లాడినప్పుడు, పేతురే ఉద్రేకపూర్వకముగా మొదట మాట్లాడినవాడు-ప్రభువా, నీతో కూడ చెరలోనికిని మరణమునకును వెళ్లుటకు సిద్ధముగా ఉన్నాని ఆయనతో చెప్పాడు (లూకా 22:33). ఇతడు అతిజాగ్రత్త మరియు కోపము కలిగినవాడు. యేసుక్రీస్తును బంధించుటకు సైనికులు వచ్చినప్పుడు, అతడు కోపపడి సైనికుని యొక్క కుడిచెవిని తెగనరికినవాడు. ప్రతి విషయములో పేతురు అతురత కలిగిన వ్యక్తి ఆ విధముగా మనము అనేక విషయములు అతని జీవితములో చూడగలము. ఏ పరిస్థితియైనప్పటికి అతడు ముందుగా ఉండుటకు కోరుకునేవాడు మరియు ఎల్లప్పుడు చొరవ తీసుకొనేవాడుగా ఉంటాడు.

పేతురు ప్రజలపట్ల మనస్సు కలిగిన వాడు. ఇతడు తన సహోదరుడైన అంద్రెయతో దగ్గరి సంబంధము కలిగియుండి ఉంటాడు ఇందు కోసమే యేసుక్రీస్తును కలవడానికి అంద్రెయ పిలిచినప్పుడు, అతడు లోబడ్డాడు. వారిద్దరు తోబుట్టువుల పోటీని కూడ కలిగియుంటారని నేను అనుకుంటాను. మనము పేతురు అత్త గురించి కూడ చదువుకుంటాము అది మనకు తెలియజేయునది ఏమనగా కుటుంబములో పేతురు అందరితో చాలా సన్నిహితముగా ఉంటాడు. పేతురు ఒక ఉద్దేశము కలిగి జీవించినవాడు. యేసుక్రీస్తు ఎవరో ఖచ్చితముగా ఎరిగినవాడు యేసుక్రీస్తే రాబోవు క్రీస్తు అని గుర్తెరిగిన వాడు. మనము ఈ లక్షణములను తరువాత ఇతని పరిచర్యలో చూస్తాము.

ఇటువంటి సమర్పణ కలిగిన, ప్రేమగల, ఆశగల, ప్రజల ప్రేమాభిమానియైన పేతురు మరియు యేసుక్రీస్తు పట్ల ఎంతో ఉన్నత గౌరవము కలిగిన ఇతడు ఏ విధముగా ఆయనను తృణీకరిస్తాడు? ఒకసారి కాదు మూడుసార్లు,

...... తరువాయి భాగము 6వ పేజిలో

नहेम्याह बाइबल कॉलेज
रेसिडेन्शल कॉलेज, चेन्नई।

माध्यम: हिन्दी

सदस्यता के लिए पंजीकृत उम्मीदवार - ATA

सुविख्यात अंतर्राष्ट्रीय मसीही अगुवे तथा पिछले 53 वर्षों से सेवारत वरिष्ठ पासवान

सर्टिफिकेट इन थियोलॉजी – 1 साल
डिप्लोमा ऑफ थियोलॉजी – 2 साल
Bachelor in Theology : Three years

योग्यता 10 वी या अधिक
जल्दी करें!

Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org
★ ऑनलाइन कक्षाएं उपलब्ध हैं ★

GREAT COMMISSION PARTNERS

ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు



భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## జూలై 19 2023 నుండి ఆగష్టు 18 2023 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## దేవుడు తన పనిలో ఉన్నాడు!

### స్తుతించుట కొరకు విషయాలు

| | |
|---|---|
| జూలై 19 | : మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల, నెహెమ్యా బైబిల్ కళాశాల మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సు అను మొదలగువాటి కార్యక్రమములన్నిటిని బట్టి దేవుని స్తుతించుడి. |
| జూలై 20 | : మా ఉపసంపాదకులు మరియు వారి కుటుంబ సభ్యులందరిని దేవుడు ఆశీర్వదించినం -దుకు ఆయనను స్తుతించుడి. |
| జూలై 21 | : మా రెసిడెన్షియల్ మరియు సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాల కోర్సులకు నూతన విద్యార్థులను పొందుటకు కృపతో మాకు సహాయము చేసిన దేవుని స్తుతించుము. |
| జూలై 22 | : మిషన్ పనివారినుండి గొప్ప సమర్పణను బట్టి దేవుని స్తుతించుడి. |
| జూలై 23 | : మా ప్రార్థన భాగస్వాములు, సబ్స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు మరియు సువార్త భాగస్వాములు మరియు వారి కుటుంబముల పట్ల దేవుడు తన కృపను చూపుతున్నందుకు ఆయనను స్తుతించుడి. |
| జూలై 24 | : ప్రధాన సంఘము మరియు శాఖ సంఘముల కాపరులు మరియు సీనియర్ సభ్యులను దేవుడు ఆశీర్వదించుచున్నందుకు ఆయనను స్తుతించుడి. |
| జూలై 25 | : మా సువార్త ముద్రణా యంత్రము మరియు దాని నిరంతర పని మరియు ప్రభావముతో కూడిన పనివారిని బట్టి దేవుని స్తుతించుడి. |
| జూలై 26 | : 1969వ సంవత్సరమునుండి మాసపత్రిక విషయములో మా సమర్పణను బట్టి దేవుడు విస్తారమైన ఆశీర్వాదములను అనుగ్రహించినందుకు ఆయనను స్తుతించుడి. |
| జూలై 27 | : నూతన విశ్వాసులతో మా ప్రధాన సంఘమును విస్తరింపజేయుచున్నందుకు దేవుని స్తుతించుడి. |
| జూలై 28 | : బాలాజీనగర్, సంతోషపురమ్ మరియు వేలచ్చెరి నందు మా ఆదివారపు కార్యక్రమములలో నూతన విశ్వాసులను బట్టి దేవుని స్తుతించుడి. |
| జూలై 29 | : నెహెమ్యా బైబిల్ కళాశాల అడ్మిషన్లు మరియు సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల 2023-2024 అకాడమిక్ సంవత్సరమును ఆశీర్వదించినందుకు దేవుని స్తుతించుడి. |
| జూలై 30 | : యౌవన మరియు పిల్లల కొరకు మా గ్లోబల్ విజన్ పరిచర్యను ఆశీర్వదించినందుకు దేవుని స్తుతించుడి. |
| జూలై 31 | : చేరని ప్రజలకు చేరుచున్న మా యూట్యూబ్ పరిచర్యలోని 5 నిమిషముల వర్తమానమును దేవుడు ఆశీర్వదించుచున్నందుకు ఆయనను స్తుతించుడి. |
| ఆగష్టు 01 | : సువార్త అందని ప్రదేశములలో సువార్త ప్రకటించుటకు దేవుడు ఆశీర్వదించుచున్నందుకు ఆయనను స్తుతించుడి. |
| ఆగష్టు 02 | : మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాలనందు అధిక సమర్పణ కలిగిన ఉపాధ్యాయులు మరియు ప్రిన్సిపాల్ను ఆశీర్వదించుచున్నందుకు దేవుని స్తుతించుడి. |
| ఆగష్టు 03 | : పాస్టర్లు మరియు మా సంఘములలో అధికారులను బట్టి దేవుని స్తుతించుడి. |

### ప్రార్థించుటకొరకు విషయాలు

| | |
|---|---|
| ఆగష్టు 04 | : ప్రజలపట్ల మరొకసారి దేవుని కృప కుమ్మరించబడునట్లు ప్రార్థించుము. |
| ఆగష్టు 05 | : విరామ బైబిల్ పాఠశాలనందు యేసుక్రీస్తు ప్రేమచేత ఆకర్షితులైన పిల్లలు ప్రభువు నందు నిలిచియుండుటకు మరియు మా సంఘమును నిరంతరము దర్శించునట్లు ప్రార్థించుము. |
| ఆగష్టు 06 | : మిషనరీలకు మరియు దేవుని సేవకులకు వ్యతిరేకముగా సంభవించుచున్న హింస నిలిపివేయబడునట్లు ప్రార్థించుము. |
| ఆగష్టు 07 | : ప్రపంచమునుండి కరోనా జ్వరము తీసివేయబడునట్లు ప్రార్థించుము. |
| ఆగష్టు 08 | : కుటుంబాలను వేరుచేయుచున్న సాతాను చెడు పనులు లయపరచబడునట్లు ప్రార్థించుము. |
| ఆగష్టు 09 | : దేవుని పిల్లలయొక్క ఆత్మ సంబంధమైన మరియు లోక సంబంధమైన ఆశీర్వాదముల కొరకు ప్రార్థించుము. |
| ఆగష్టు 10 | : ఈ రోజు మా ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యలు 55వ సంవత్సరములోనికి అడుగుపెట్టుచున్నాయి కాబట్టి దీని విషయమై ప్రార్థించుము. |
| ఆగష్టు 11 | : ప్రపంచములో నిలిచియున్న ఆర్థిక మాంద్యము నిర్మూలించబడునట్లు ప్రార్థించుము. |
| ఆగష్టు 12 | : మా పరిచర్య యొక్క ఆర్థిక అక్కఱలు తీర్చబడునట్లు ప్రార్థించుము. |
| ఆగష్టు 13 | : ప్రపంచములోని ప్రజలందరి అక్కఱలకొరకు ప్రార్థించుము. |
| ఆగష్టు 14 | : మా బెంగాలీ డి టి పి ఆపరేటరైన సహోదరుడు ఇంద్రజిత్ రాయ్ త్వరగా కోలుకొనునట్లు ప్రార్థించుము. |
| ఆగష్టు 15 | : మా ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యుల మంచి ఆరోగ్యము కొరకు ప్రార్థించుము. |
| ఆగష్టు 16 | : ప్రతిరోజు ఉదయము 5 గంటలకు 5 నిమిషములు యూట్యూబ్నందు ప్రసారమవుచున్న మీడియా పరిచర్యను బట్టి ప్రార్థించుము. |
| ఆగష్టు 17 | : మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు అతని కుటుంబ సభ్యులను సమస్త కీడులనుండి తప్పించునట్లు వారి క్షేమము కొరకు ప్రార్థించుము. |
| ఆగష్టు 18 | : కోహ సాఫ్ట్వేరునందు నెహెమ్యా బైబిల్ కళాశాల గ్రంథాలయ పుస్తకములను అప్డేట్ చేయు విషయమై ప్రార్థించుము. |

4వ పేజి తరువాయి భాగము

అది కూడ యేసుక్రీస్తు చేత హెచ్చరించబడినప్పటికి అతడు అప్పగించడము మాత్రమే కాదు తనను తాను శపించుటకు కూడ ప్రారంభము చేశాడు. మనము దీనిని చదివినప్పుడు, మనము పేతురు భయంకరమైన వ్యక్తి అని తీర్పు తీర్పుటకు మరియు శిక్షించుటకు కూడ ప్రారంభము చేయవచ్చును. అయితే సమర్పణ కలిగిన మరియు ప్రతిష్ఠించబడిన క్రీస్తు అనుచరులముగా ఎన్నిసార్లు మనము మన చర్యలు, మాటలు మరియు ఆలోచనల ద్వార యేసుక్రీస్తును అప్పగించామో మనము ఆలోచన చేద్దాము. తెలియకుండ నేను పడిపోయాను అని ప్రజలు చెప్పుటమును నేను వింటు ఉంటాను. పేతురు తెలియకుండ చేశాడని ఎంత మంది అనుకుంటారు? ఈ గొప్ప దేవునియొక్క అపొస్తలుడిని విమర్శిస్తున్నానని అపార్థము చేసుకొనవద్దు, దానికి వ్యతిరేకముగా మనమందరము అతని జీవితము నుండి నేర్చుకోవాలని కోరుకొను చున్నాను.

ఆ సమయములోనే అది జరిగినదని మీరు అనుకొనుచున్నారా లేక ఇది ఒక వద్దతి ప్రకారము జరిగినదా?

ఒక ఉద్దేశముకలిగిన, ఆశకలిగిన, ప్రేమ కలిగిన, మరియు ఎంతో సమర్పణ కలిగిన వ్యక్తికి యేసుక్రీస్తును అప్పగించటము అనేది చాలా సుళువైనది కాదు అని నేను విశ్వసించుచున్నాను. ఇది అంతయు ఎప్పుడు ప్రారంభమైనదని మీరు అనుకొనుచున్నారు? మత్తయి 26:58వ వచన ప్రకారముగా పేతురు దూరమునుండి యేసుక్రీస్తును వెంబడించుటకు ఎప్పుడు ప్రారంభము చేశాడో ఆ సమయము నుండి.

బైబిల్ ఎంతో అందముగా సెలవిచ్చునదేమనగా, పేతురు దూరమునుండి యేసుక్రీస్తును వెంబడించాడు. మనలో అనేకులు యేసుక్రీస్తును ప్రేమిస్తు ఆయన ఆశీర్వాదములను ఆనందించుచున్నాము. ఆయన మనలను పోషించువాడని మరియు కాపాడువాడని ఎరుగడము గొప్ప విషయము అయితే ఆయనకు చాలా సన్నిహితముగా ఉండుటకు వెనుకడుగు వేయుచున్నాము మరియు దూరమునుండి ఆయనను వెంబడించుటకు ఇష్టపడుచున్నాము. మనము దూరమునుండి ఆయనను వెంబడిస్తున్నప్పుడు, మనలో కొందరు ఇది క్షేమము అని ఆయన మన నుండి ఎక్కువ ఆశించడని భావిస్తున్నాము. క్రీస్తును అతి సమీపముగా మనము వెంబడించుచున్నామని ప్రజలు ఎరుగరు. ఇలాగు జీవిస్తేనే మనము దేవుని మరియు ప్రపంచమును అనుభవించవచ్చునని భావిస్తున్నారు. చాలా ఆసక్తికరమైన రాజీ.

ప్రియమైన స్నేహితులారా, ఒకే సమయములో దేవునికి మరియు లోకమునకు స్నేహితులుగా ఉండలేమని బైబిల్ మనకు చాలా స్పష్టముగా సెలవిచ్చుచున్నది (యాకోబు 4 : 4). వ్యభిచారిణులారా, యీ లోక స్నేహము దేవునితో వైరమని మీరెరుగరా? కాబట్టి యెవడు ఈ లోకముతో స్నేహము చేయగోరునో వాడు దేవునికి శత్రువగును. మధ్యమార్గము ఎంతమాత్రము లేదు. మనము దేవునితోనైనా లేక లోకముతోనైనా స్నేహము కలిగియుండాలి, మనము దేవుని వైపున ఉండలేదు అంటే అప్పటికే మనము దేవునికి శత్రువులము అయ్యాము అని అర్థము. కాబట్టి, ఎంతటి ఆత్మసంబంధమైన మరియు భక్తి కలిగిన వ్యక్తియైనా, యేసుక్రీస్తును దూరమునుండి వెంబండించుటకు నిర్ణయించుకున్నట్లయితే, అది అపాయకరమైన స్థలము.

క్రీస్తుతో మీ నడక ఏ విధముగా ఉన్నది ఈ రోజు? యేసుక్రీస్తును దూరమునుండి అనుసరించుచున్నావా లేక యేసుక్రీస్తుతో సమీపముగా నడుస్తున్నావా? మనమందరము ఈ విషయములో ఎంపిక చేసుకొనవలసినవారమైయున్నాము. యేసుక్రీస్తు మనలను ఎంతగానో ప్రేమించుచున్నాడు ఆయన మనలను దేనిని బలవంతముగా చేయుటకు ప్రోత్సహించడు అయితే ఆయన మనకు స్వేచ్ఛను అనుగ్రహించాడు. ఏది ఏమైనా, ఆయన తన కోరికను కూడ తెలియజేశాడు. నాయందు మీరును మీయందు నా మాటలును నిలిచియుండినయెడల మీకేది యిష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింపబడును (యోహాను 15 : 7). ఇది దేవునితో మనము సమీపముగా నడుచుటలో ఉన్న ప్రాముఖ్యతను తెలియజేస్తుంది.

ప్రియమైన స్నేహితులారా, మనము నివసించుచున్న లోకము చాలా క్లిష్టమైనది మరియు డిమాండ్ చేస్తున్నది. మన పనిని మోసము చేయుటకు లోకము ప్రయత్నము చేస్తుంది కాబట్టి మన కుటుంబము మరియు వ్యక్తిగత జీవితము ఎంతో సవాలుగా ఉండవలసిన అవసరత ఉన్నది. కొన్నిసార్లు మన జీవితములో మనము ఎదుర్కొనునవి అనగా నిరుత్సాహములు, గాయము, అప్పగించుట, ప్రత్యేకపరచబడుట, మరణము, వెనుక నుండి కత్తితో పొడుచుట అనునవి మానసిక ఇబ్బందులను కలుగజేస్తాయి. మీలో ఎంతమంది ఇటువంటి పరిస్థితులలో ఉన్నారో నేను ఎరుగను. ఎవరో తీసుకున్న నిర్ణయము యొక్క ఫలితమును నేను నా జీవితములో అనుభవించుచున్నాను నాకు ఇది తగదు అని మీరు చెప్పుకొనుచు ఉండవచ్చును. ఇది యూదావలె యేసుక్రీస్తును అనుసరించుట మిమ్ములను నిలిపివేసి ఉండవచ్చును మరియు పేతురువలె దూరమునుండి యేసుక్రీస్తును వెంబడించునట్లుగా మిమ్ములను మార్చి ఉండవచ్చును. అయితే విషయము ఏమనగా ఈ రెండు ప్రమాదకరమైనవే.

పేతురు యేసుక్రీస్తును తృణీకరించుట అనేది అకస్మాత్తుగా జరిగినది కాదు, అది నిదానముగా జరిగిన ఒక పద్ధతి. యేసుక్రీస్తు బంధింపబడిన క్షణమున, ప్రతి ఒక్కరికి భయము కలిగినది, అనగా మా భవిష్యత్తుకు ఏమి సంభవించబోవుచున్నదో అన్న భయము కలిగినది. అదే సమయములో, తన యజమానుడైన క్రీస్తునకు ఏమి సంభవించబోవుచున్నదో అని పేతురు తెలుసుకోవాలని కోరుకున్నాడు కాబట్టి ఆయనను దూరమునుండి వెంబడించుటకు నిర్ణయము తీసుకున్నాడు.

...... తరువాయి భాగము 9వ పేజిలో

యెహోవా మన కొరకు గొప్ప కార్యములు చేసియున్నాడు, మనము సంతోషభరితులమైతిమి- కీర్తన 126:3

## ప్రతిధ్వనించుపిలుపు పరిచర్యలు

## 55వ వార్షికోత్సవము

**(1969 - 2023)**

స్థలము:
ప్రతిధ్వనించుపిలుపు
10, మహమ్మద్ అబ్దుల్లా రెండవ వీధి
చేపాక్, చెన్నై- 600 005, ఇండియా

ప్రత్యేక కార్యక్రమములు
11.08. 2023 శుక్రవారము
12.08. 2023 శనివారము
13. 08. 2023 ఆదివారము

ప్రత్యేక వర్తమానము:

## పాస్టర్ ఏంజెలిన్ సెల్వకుమారి

దయచేసి ప్రార్థించుము

సంప్రదించుము: పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్, (+ 91) 98410 71852

## PLEASE PRAY FOR OUR MINISTRIES AT THE HEAD QUARTERS

1. Prayer Service : 24 hours
2. **BIBLECOR -** Bible Correspondence Courses : English, Tamil & Hindi
3. **ECHO OF HIS CALL** - Monthly Magazines : English, Tamil, Malayalam, Telugu, Hindi, Kannada, Marathi, Gujarati, Bengali, Odiya, Nepali, Assamese, Punjabi, Urdu, Sinhala & Afrikan.
4. Nehemiah Bible Colleges (Two Centres) (Evening / Residential)
5. Theological Correspondence Courses: English & Tamil
6. Great Commission Partners (Network of Pastors)
7. Training Programmes
8. Crusades
9. Literature Distribution and Follow Up
10. Gospel Printing Press - Publications
11. St. Paul's Matriculation School - Village English High School
12. Sunday Schools : 8.30 a.m. & 4.00 p.m. Sunday
13. **Tamil Services : 8.00 a.m. & 10.00 a.m. Sunday**
14. **Hindi Service : 4.00 p.m. Sunday**
15. **Telugu Service : 5.00 p.m. Sunday**
16. **English & Tamil Service : 6.00 p.m. Sunday**
17. Pastors' Counselling : 4.00 p.m. Sunday
18. Women's Prayer : 5.30 p.m. Wednesday
19. Mid-week Bible study : 6.30 p.m. Wednesday
20. Men's Prayer : 7.00 p.m. Friday
21. Discipleship Meeting : 6.00 p.m. Saturday
22. House Meetings : 6.30 p.m. Tuesday & Thursday
23. Special Holy Communion : 6.00 a.m. 1st day of each month
24. Ministers Review Meeting : 5.30 p.m. First Saturday
25. Parents' Prayer : 4.00 p.m. First Sunday
26. Night Prayer : 9.30 p.m. Second Friday
27. Fasting Prayer : 9:30 a.m. Third Saturday
28. Holy Communion : Second Sunday Services
29. Youth / Kid Prayer : 10.00 p.m. daily
30. Staff Devotion : 9.00 a.m. daily
31. Office : 9.00 a.m. to 9.00 p.m. (except Sundays)

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

**భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే**

### 1. బైబిల్‌కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద మేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే టైటిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
**Echo of His Call, Post Box 2957**
CHEPAUK, CHENNAI - 600 005.
**Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,**
**Cell : 98410 71852, 95661 31858**
**E.mail : biblecor@yahoo.co.in**

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విధ్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. **"ECHO OF HIS CALL EDUCATIONAL TRUST"** అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| **Account Name** | : | **ECHO OF HIS CALL EDUCATIONAL TRUST** |
| **Account Number** | : | **1023 2923 805** |
| **Bank Name** | : | **STATE BANK OF INDIA** |
| **Branch** | : | **TRIPLICANE, CHENNAI - 600 005** |
| **IFSC Code** | : | **SBIN 0000249** |
| **SWIFT Code** | : | **SBI NIN BB 455** |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

## నా జీవితములో దేవుని మార్గదర్శకత్వము మరియు సంరక్షణ!

దేవునియందు భయభక్తులుగలవారి కోరికను ఆయన నెరవేర్చును- కీర్తన 145 : 19.

**HIS GUIDANCE AND PROVIDENCE IN MY LIFE!**

1982వ సంవత్సరములో చెన్నై (మద్రాస్)లో చేపాక్‌గా పిలుపబడిన స్థలములో సంఘ పరిచర్యను ప్రారంభము చేయుటకు నన్ను బలపరచుటలో ఎంతగానో ప్రభువైన యేసుక్రీస్తు తన కృపను చూపించాడు. దాని ప్రారంభమునుండి, సంఘము ఒక స్థలము నుండి మరొక స్థలమునకు మారు సమస్యను అనుభవించుచు ఉండెను. ఆర్థిక పరిస్థితులు, వ్యతిరేకత మరియు ఆ ప్రాంతములో ఉన్నటువంటి క్రైస్తవ వ్యతిరేకుల నుండి అసూయ అనునవి కారణములుగా ఉండెను.

తుదకు, మేము ఆదివారపు కార్యక్రమములను ఇంటిలో ఉన్న ఒక చిన్న గదిలో అనగా వెలుతురు లేని గదిలో నడుపుచుంటిని. ఈ ఇల్లు శ్రీ. జార్జి గారుయైన ప్రియ సహోదరునికి చెందినది.

ఒక ప్రత్యేకమైన ఆదివారము ఆరాధన సమయములో, ప్రభువు అనుకోకుండ మరియు అకస్మాత్తుగా ఆయనయందు విశ్వాసముంచుటకు ఆత్మలో నన్ను ప్రేరేపించాడు అదేమనగా అదే ప్రాంతములో విశాలమైన స్వంత భవనములో మా సంఘ కార్యక్రమములను నిర్వహించుట. ప్రభువు ఈ విషయమును సంఘముతో పంచుకొనుటకు మరియు వారి ప్రార్థనలను కోరుకొనుటకు కూడ నడిపించాడు. నేను ప్రభువునకు లోబడ్డాను మరియు సంఘ కార్యక్రమములో దీనిని పంచుకున్నాను.

- సంఘములో ఉన్నటువంటి ప్రజలు నా మాటలు విని వారు నావైపు ఒక విధముగా చూస్తు నన్ను ఎగతాళి చేయడము ప్రారంభము చేశారు.
- మన పేద ఆర్థిక పరిస్థితిలో స్థలమును కొని భవనమును నిర్మించుట సాధ్యమవుతుందా? అని ప్రశ్నించారు
- కొంతమంది ప్రజలు ఆత్మసంబంధమైన ఒత్తిడిని ఇచ్చుట ప్రారంభము చేసి ఈ విధముగా అడిగారు, మన దగ్గర ధనము ఉన్నప్పటికి, త్వరగా ప్రజలతో నిండిపోవుచున్న ఈ ప్రదేశములో ఎక్కడ మనకు స్థలము దొరుకుతుంది?

కొంతమంది స్నేహితులు విమర్శతో మరియు సందేహముతో కూడిన ప్రశ్నలతో ముందుకు వచ్చారు, దేవుని పేరట ఆచరణకు సాధ్యము కానటువంటి వర్తమానమును ప్రజలకు చెప్పుట దైవజనునికి సరియైనదేనా?

వీటివలన, నేను అనేక తికమక పరిస్థితులలోనికి నెట్టబడ్డాను. సవాలుతో కూడిన నా విశ్వాసమును అంగీకరించి నాతో నిలుచుటకు ఒక విశ్వాసిని కూడ నేను కనుగొనలేకపోయాను. సాధారణ ప్రజలు ఈ విధమైన ముగింపునకు వచ్చారు- అంగీకరించని మరియు ఆచరణకు సాధ్యముకానటువంటి కథలను చెప్పటము తప్ప మరొక పని క్రైస్తవ బోధకులకు లేదు. మరియు వారు నన్ను ఏ విధముగాను గుర్తించలేదు.

అయితే నేను అధైర్యపడలేదు. దీనికి వ్యతిరేకముగా, ప్రభువు నన్ను ఆదరించాడు మరియు విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైన యేసువైపు చూచుచు ఆయన మీద బలముగా ఆధారపడుటకు తన కృపను నాకు అనుగ్రహించాడు (హెబ్రీ 12 : 1). ప్రభువు తన మాటతో నా హృదయములోనికి ప్రవేశించాడు-పురుగువంటి యాకోబూ, స్వల్ప జనమగు ఇశ్రాయేలూ, భయపడకుడి నేను నీకు సహాయము చేయుచున్నాను అని యెహోవా సెలవిచ్చుచున్నాడు నీ విమోచకుడు ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడే. కక్కులు పెట్టబడి పదునుగల క్రొత్తదైన నురిపిడి మ్రానుగా నిన్ను నియమించియున్నాను నీవు పర్వతములను నూర్చుదువు వాటిని పొడి చేయుదువు కొండలను పొట్టువలె చేయుదువు యెషయా 41 : 14,15.

దినములు గడిచాయి. నా చుట్టు ఉన్న ప్రజలందరి ముందు దేవుడు నన్ను ఈ విధముగా ఆశీర్వదించాడు-ఏ స్థలములోనైతే నేను విశ్వసించుటకు బలపరచాడో అదే స్థలములో ఆశ్చర్యరీతిలో స్థలము అందుబాటులో ఉండుటకు కృపచేత దేవుడు నాకు సహాయము చేశాడు.

అయితే స్థలమును నిలిపియుంచిన తరువాత, ఆస్థిని కొనుగోలు చేయడానికి నా దగ్గర డబ్బు లేకుండ ఉండేది. ఇదే పరిస్థితి నాకు సంభవిస్తుందని నా ప్రాంత ప్రజలు విశ్వసించారు. నాకు తెలిసిన మూలాధారములనుండి సహాయమును పొందుటకు నేను ప్రయత్నము చేశాను, అయితే నేను చాలా పేదవాడిని కాబట్టి నాకు సహాయము చేయుటకు ఎవరు ముందుకు రాలేదు. ఈ పరిస్థితిలో, ప్రభుత్వము వ్యక్తిగత భవనము కొరకు అడ్వాన్స్ ఆ స్థలమును కొనుగోలు చేయడానికి ముందుకు వచ్చినది ఏలయనగా నేను ఆ కాలమున ప్రభుత్వములో పనిచేయుచుంటిని. దీనిని నేను నెరవేర్చుటకు, దేవుడు క్రైస్తవేతరుడైన నా స్నేహితుడు శ్రీ. కన్నన్ మరియు ఇతర క్రైస్తవ స్నేహితుడైన శ్రీ. యమ్.పి. జెయకుమార్‌లను ఉపయోగించుకున్నాడు. యేసుక్రీస్తు నమ్మదగినవాడు. యేసుక్రీస్తు అన్ని సమయాలలో ఉత్తముడు. అన్ని సమయాలలో యేసుక్రీస్తు ఉత్తముడు. మనము ఎటువంటి దేవుడిని కలిగియున్నాము! ప్రభువు ఉత్తముడని రుచి చూచి తెలుసుకొనుము... కీర్తన 34 : 8.

నేడు కూడ, అనగా ఈ వర్తమానమును వ్రాస్తున్న సమయములో కూడ, నా జీవితములో కఠినమైన మరియు సవాళ్లతో నిండినది అని ధైర్యముగా చెప్ప గలను. నేను అనేక కష్టములచేత మరియు చెప్పలేని బాధలచేత నలుగగొట్టబడ్డాను. దేవుడు ఇచ్చిన పరిచర్యలను అనుదినము కొనసాగించుటకు ఎంతగానో కష్టపడుచున్నాను.

అనగా 16 భాషలలో ప్రతిధ్వనించుపిలుపు మాసపత్రికలు, బైబిల్ కోర్ కరస్పాండెన్స్ మరియు శిక్షణ కోర్సులు 3 భాషలలో, నెహెమ్యా బైబిల్ కళాశాల, ప్రధాన సంఘములో ప్రతి ఆదివారము 7 ఆరాధన కార్యక్రమములు, సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల ( గ్రామ ఉన్నత పాఠశాల), సువార్త ముద్రణా యంత్రము మరియు అన్ని పరిపాలన కార్యాలయములు మొదలగునవి. నేను చెప్పలేనటువంటి మరియు బయలుపరచలేని కష్టములను మరియు సవాళ్లను మరియు ఓటములను నా పరిచర్య మరియు పరిపాలన జీవితములో ఎదుర్కొనుచున్నాను.

నేను నిద్రలేని రాత్రులను అనుభవించాను, మరియు కొన్ని రాత్రులలో నేను నిద్రించుటకు కూడ కోరుకొనలేదు. చీకటి, చెడు ఒత్తిడులు మరియు నిరీక్షనలేనివాటితో నిండియున్న ఈ లోకములో నిజమైన స్నేహితుడు, నమ్మదగిన మరియు యోగ్యుడైన వ్యక్తి ఒక్కరే అని ఆయనే ప్రభువైన యేసుక్రీస్తు అని నేను నేర్చుకున్నాను. ఏలయనగా నేను ఆయన మార్గదర్శకత్వమును మరియు సంరక్షణను నా జీవితములో అనుభవించుచున్నాను. పేరుగాంచిన ఈ పాటలోని వరుసలు నా అనుభవము.

చీకటి నన్ను చుట్టు ముట్టుచున్న వేళ నడిపించుము,
దయచేసి నాకు వెలుగునిమ్ము,
నన్ను నిరంతరము నడిపించుము!
రాత్రి చీకటిగా ఉన్నది, నేను ఇంటికి దూరముగా ఉన్నాను,
నన్ను నిరంతరము నడిపించుము!
నా అడుగును కాయుము, దూర దృశ్యమును చూడవలయునని నేను అడుగడము లేదు, నాకు ఒక్క అడుగు చాలును.

నా అనుదిన జీవితము శ్రమలు మరియు కష్టములతో కూడుకొనినదని నేను ఎరుగుదును. అయితే నేను ఈ లోకములో పని ముగించినప్పుడు, నా పరలోకపు ఇంటికి వెళ్లి నా యజమానియైన యేసుక్రీస్తును ముఖాముఖిగా ఎదుర్కొని ఆయన బంగారపు ముఖమును హత్తుకొని ఈ లోకములో నేను అనుభవించిన అనుభవములు పంచుకొందును అనునది నా విశ్వాసము. ఆ ఆశ్చర్యకరమైన దినముకొరకు నేను ఎంతగానో ఎదురుచూచుచున్నాను. ఆ దినము గొప్ప దినము! ఆ దినము ఎంతగానో ఆశీర్వదించబడిన దినము!!

ప్రియమైన స్నేహితుడా, మీరు ఇటువంటి నిరీక్షణ మరియు ఆశను కలిగియున్నారా?

***

6వ పేజి తరువాయి భాగము....

మీరు దూరమునుండి యేసుక్రీస్తును వెంబడించు పేతురువంటివారా? నేను దేవునికి సమీపముగా ఉన్నప్పుడు, ఆశించడము చాలా ఎక్కువగా ఉంటుంది కాబట్టి నేను దూరముగా నిలుస్తాను అని మీరు భావిస్తున్నారా? మనలో కొందరు సంఘమునకు వెళతారు అయితే సంఘ కార్యక్రమములలో పాలుపంపులు పొందరు, మనలో కొందరు సంఘమునకు కూడ వెళ్ళుటకు కోరుకొనరు. మరికొందరు ఇంటిదగ్గర ఉండి ప్రార్థించుటకు కోరుకొందురు. మనలో కొందరు యేసుక్రీస్తుకు అక్కఱలో మాత్రమే విన్నపించుదురు, లేకపోతే ఆయనకొరకు సమయమునే కేటాయించని వారుగా ఉన్నారు.

యేసుక్రీస్తును దూరమునుండి వెంబడించవద్దని నేను నేడు మిమ్ములను ప్రోత్సహించుచున్నాను, ఆయనకు సమీపముగా వెళ్లుము. ఆయన ఈ లోకములోనికి వచ్చాడు దేనికోసము అనగా దేవునితో మానవుని ఐక్యపరచుటకు. ఈ ఉద్ధేశము కొరకే ఆయన వచ్చాడు. ఆయన సిలువలో మరణించాడు మరియు మూడవ దినమున తిరిగి లేచాడు. నిరీక్షణ లేని సమయములో నిరీక్షణ ఇవ్వటానికి, తుపాను మధ్యలో సమాధానము ఇవ్వటానికి, ప్రేమించబడుటకు అర్హులము కామని భావించుచున్న సమయములో మనలను ప్రేమించటానికి ఆయన వచ్చాడు. రోమా 8 : 32. సెలవిచ్చునదేమనగా-తన సొంత కుమారుని అనుగ్రహించుటకు వెనుకతీయక మన అందరికొరకు ఆయనను అప్పగించినవాడు ఆయనతో పాటు సమస్తమును మనకెందుకు అనుగ్రహింపడు? ఆయనను అడుగుము, మేలైనవన్నియు ఆయన మనకు ఇచ్చుటకు ఇష్టపడుచున్నాడు.

ప్రతిదినము ఆయనతో మాట్లాడుము, ఆయన మాటలను చదువుము. ఆయన స్వరమును విను అనుభవము లేకపోయినట్లయితే నేడే ఆయనను అడుగుము. ప్రభువా, నేను మిమ్ములను అతి సమీపముగా ఉండి వెంబడించాలని కోరుకొనుచున్నాను, దూరమునుండి కాదు, నాతో మాట్లాడు ప్రభువా, నేను మీ స్వరమును విననిమ్ము అని ప్రార్థించుము. వినడము మాత్రమే కాదు వాక్య ప్రకారము నడుచుకొనుటకు సహాయము చేయుమని ప్రార్థించుము. ఆమేన్.

దూరమునుండి ఆయనను వెంబడించుట కాకుండ అతి సమీపము నుండి ఆయనను వెంబడించుటకు ప్రభువు మీకు సహాయము చేయును గాక!


## నెహెమ్యా బైబిల్ రెసిడెన్షియల్ కళాశాల, చెన్నై.

Chepauk & Santhoshapuram, Chennai.

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE
REACHING NATIONS

మీడియమ్: తమిళ్

Regd. Candidate for Membership ATA NEHEMIAH BIBLE COLLEGE CHENNAI ★ ECHO OF HIS CALL ★ Estd.: 1969

సభ్యత్వముకొరకు రిజిస్టర్ చేసుకొన్న క్యాండిడేట్ ఏసియా థియాలజికల్ అసోసియేషన్ (ATA)
గడచిన 53 సంవత్సరములనుండి సీనియర్ పాస్టర్లు మరియు
అంతర్జాతీయ క్రైస్తవ నాయకులచేత గుర్తించబడినది

**సర్టిఫికేట్ ఇన్ థియాలజీ : ఒక సంవత్సరము**
**డిప్లమ ఇన్ థియాలజీ : రెండు సంవత్సరములు**
**బ్యాచ్‌లర్ ఇన్ థియాలజీ : మూడు సంవత్సరములు**

అర్హత: 10వ తరగతి మరియు దానిపైన
అడ్మిషన్‌కొరకు త్వరపడండి!

**Contact : The Chairman, Nehemiah Bible College.**
10, MOHAMMED ABDULLAH 2ND STREET, BELLS ROAD, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/21-23 WPP.No.TN/PMG(CCR)/WPP-217/21-23

## Echo of His Call

**యూట్యూబ్**

దయచేసి సబ్స్క్రైబ్ చేయుము

మీకు సమయము దొరికినప్పుడు మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ చానల్‌ను చూచి సబ్స్క్రైబ్ చేయుము.

కృతజ్ఞతలు

- సంపాదకుడు.

## OUR BANK DETAILS:

### *1. Bank : State Bank of India*

Branch : **Triplicane, Chennai-5**
Name : **S. Sam Selva Raj**
A/C No. : **1023 2934 679**
IFSC : **SBIN 00 00 249**
SWIFT CODE : **SBI NIN BB 455**

### *2. Bank : ICICI Bank*

Branch : **Anna Salai, Chennai-6**
Name : **Echo of His Call**
A/C No. : **6038 0502 2319**
IFSC : **ICIC 000 6038**

### *3. Bank : State Bank of India*

**(This Account is for Tax Exemption for Indians only )**

Branch : **Triplicane, Chennai-5**
Name : **Echo of His Call Educational Trust**
A/C No. : **1023 2923 805**
IFSC : **SBIN 00 00 249**

**Google Pay: 98410 71858**
**PayPal : SAM SELVA RAJ**

*****

**E.mail : sam@echoofhiscall.org**

## ప్రతిధ్వనించు పిలుపు

16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-** **జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

**Regd. with the RNI under No . 63655/95**
**Licenced to post without pre-payment**
**Postal Regn. No. TN/CH (C) /193/21-23**
**Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/21-23**
**Date of Publication: First week of every month**
**Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"**
on 6th JULY, 2023
**If un-delivered please return to:**
**ECHO OF HIS CALL (TELUGU)**
**P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.**
**Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766**

*JESUS LOVES YOU!*

**To**

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**